# నూటొక్కటో తోడేలు

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

''మన ఆఫీసులో పనిచేసే ఉమ చాలా ముదురు సార్! మీరు కొంచెం జాగ్రత్తగా ఉండాలి'' అన్నాడు మారుతి.

పదేళ్ళు హైదరాబాద్‌లో పనిచేసి- ప్రమోషన్ మీద బ్రాంచ్ మేనేజర్‌గా విజయవాడ ఆఫీసులో కొత్తగా జాయినైన రమాపతికి మారుతి అన్నదేమిటో అర్థం కాలేదు.

''ముదురంటే? వయసైపోయినావిడా?''

''అలా అయితే మిమ్మల్ని జాగ్రత్తగా ఉండమని ఎందుకంటాను సార్? ఇది నిమ్మపండులాంటి నిగనిసలాడే పడుచుపిల్ల. మీ హైదరాబాద్‌లో ఫాస్ట్‌గా ఉండే అమ్మాయిల్ని ఏమంటారో నాకు తెలియదు. ఇక్కడ ముదురంటే మహా కిలాడీ అని అర్థం. అంటే పెద్ద కేసన్న మాట'' కళ్ళింత వెడల్పు చేసి గొప్ప రహస్యాన్ని విప్పి చెబుతున్నట్లు మొహం పెట్టాడు మారుతి.

రమాపతికి అర్థమైంది. దాంతోపాటే కుతూహలమూ కలిగింది.

''అలానా!'' అన్నాడు ఇంకా చెప్పండి అనే అర్థం వచ్చేట్లు.

''మన క్యాషియర్ ఈశ్వర్ లేడూ- వాళ్ళిద్దరికీ లింకు... సినిమాలు, షికార్లు..పార్కులూ... పబ్‌లూ.. ఒక్కటేమిటి.. వాళ్ళిద్దరూ చెట్టాపట్టాలేసుకుని తిరగని ప్రదేశం విజయవాడలో లేదంటే నమ్మండి. కానీ ఉమ ఒకరితో తృప్తిపడేరకం కాదులెండి. మన ఎక్కౌంటెంట్ మూర్తితో కూడా విడదీయరాని సంబంధం. కంప్యూటర్ ఆపరేటర్ అశోక్‌నీ కదిపితే ఏ ఏ లాడ్జింగ్‌లలో ఎపుడెపుడు గడిపిందీ రసవత్తరంగా చెప్తాడు''

రమాపతికి తను ఆ బ్రాంచ్‌కి మేనేజర్‌ననే విషయం స్ఫురణకొచ్చింది. కింది సిబ్బందికి చనువిస్తే ప్రమాదమని తెల్సినవాడు కాబట్టి- ఇలాంటి కథల్ని చొంగకార్చుకుంటూ వినే మగజాతికి చెందినవాడైనా- దాన్ని కప్పిపుచ్చుకుంటూ ''సరే సరే- మీరెళ్ళి మీ పనులు చూసుకోండి. ఇలాంటివి మన ఆఫీసులో జరగటం మంచిది కాదు. ఆఫీసు వాతావరణమే కలుషితమైపోతుంది. ఎనీహౌ నేనా విషయం గురించి ఎంక్వయిరీ చేస్తాను'' అన్నాడు.

**సలీం**



తను పెట్టిన నిప్పు రాజుకుందని అర్థమై- మేనేజర్ రూంలోంచి తృప్తిగా బయటపడ్డాడు మారుతి.

అతను వెళ్ళిన పది నిముషాలకు రమాపతి ప్యూన్‌ని పిలిచి ''ఉమను రమ్మని చెప్పు'' అన్నాడు.

ఆ పేరు వినగానే ప్యూన్ పెదవులు వంకరగా విచ్చుకోవడం అతను గమనించకపోలేదు.

''మే ఐ కమిన్ సర్'' అంటూ లోపలికొచ్చిన అప్సరసలాంటి ఇరవై యేళ్ళ ఉమని చూసి రమాపతి కళ్ళు జిగేల్మన్నాయి.

అలనాటి డ్రీంగర్ల్ హేమమాలిని నాజూగ్గానూ, నవయవ్వనంలోనూ ఉంటే ఎలా ఉండేదో అలా ఉంది. మొన్నటి శ్రీదేవి ఒకటోరెండో అంగుళాలు ఎత్తు తక్కువై స్లిమ్‌గా మారినట్లు..నేటి ఊర్మిళా మటోండ్కర్ కొద్దిగా ఎత్తై, ఒంపుల్లో మరికొంత నిండుతనాన్ని సంతరించుకున్నట్లు..

'పర్ఫెక్ట్ బ్యూటీ' అనుకున్నాడతను.

అతని చూపులు కిందినుంచి పైవరకూ తన శరీరాన్ని కొండచిలువలా చుట్టుకోవడం గమనించి అనీజీగా ఫీల్

అవుతూ ''పిలిచారట'' అంది ఉమ.

కేవలం ఉమను చూడటం కోసమే పిలి... ందువల్ల ఏం చెప్పాలో తెలియక ''అవును. కూచోండి. ఏం పని చేస్తున్నారిప్ప ...ు?'' అన్నాడు.

''నా దగ్గర పెండింగ్ పనేమీలేదు సార్. ఏ ...టి వర్క్ అప్పుడు చేసేయడమే నాకు అలవాటు''

''గుడ్- పనితోపాటు ఆఫీసు వాతావరణ ... పవిత్రంగా ఉండేటట్టు చూసే బాధ్యత మనందరికీ ఉంది. మనది గవర్నమెంట్ ఆఫీ... కాదన్న విషయం మర్చిపోకూడదు. అక్కడైతే పని చేసినా, చెయ్యకున్నా, మన ప్ర... న ఎలా ఉన్నా నెల తిరిగేసరికి జీతం డబ్బులు చేతిలో పడ్తాయి. ప్రైవేట్ ఆఫీసుల ... స్థితి అలా కాదు. మార్కెట్ పోటీని తట్టుకోవాలంటే మనం డిస్ట్రిబ్యూట్ చేసే ప్ర... క్ట్‌లో క్వాలిటీ ఒక్కటే సరిపోదు-మన ఉద్యోగుల కాండక్ట్‌లో కూడా క్వాలిటీ ఉండా... '

అతని ఆంతర్యం ఏమిటో అర్థమైనా ఆమె ... మౌనంగా కూచుంది.

''నేను ఈ బ్రాంచికి రాకముందు ఏం జరి... ందో నాకనవసరం. నేను చార్జ్ తీసుకున్నాక నా ప్రయారిటీస్ ఏమిటో నేను ... ష్టంగా. నాకు పనితోపాటు ప్రవర్తన కూడా ముఖ్యమే. నాకు నచ్చనివాళ్ళని ... నిలోంచి తీసేసే పవర్స్ నాకు న్నాయన్న విషయం మీరందరూ గుర్తుపెట్టుక... పనిచేయండి''

ఉమకు గాయాల మీద కారం చల్లినంత ... వ. నిజానిజాలేమిటో తెల్సుకోకుండా మిగతా వాళ్ళని వదిలేసి తనమీ... నిందా రోపణ చేస్తున్న అతనిమీద ఉవ్వెత్తున లేచి పడి... క్రోధాగ్ని జ్వాలలు, తన ఇంటి పరిస్థితి గుర్తుక రాగానే చప్పున చల్లారిపోయాయి. తనకు ఉద్యోగం చాలా అవసరం. 'అన్యాయాల్ని, అక్రమాల్ని సహిస్తూ నోర్మూసుకుని కూచోకు-ఎదురుతిరుగు' అంటూ నిరంతరం హెచ్చరించే అంతరాత్మని అలవాటుకొద్దీ నొక్కేసి-తలవొంచు కుని బయటికెళ్ళిపోయింది.

ఆమెని ఉద్యోగంలోంచి తీసేసే అధికారం తనకుందున్న విషయం గుర్తుచేసి మానసి కంగా ఆమెని బలహీనురాల్ని చేయటం కోసం తను ప్రయో గించిన మొదటి అస్త్రం సూటిగా నాటుకున్నందుకు రమాపతి తోడే లులా నవ్వుకున్నాడు.

★ ★ ★

నెల తిరక్కుండానే ఆఫీసులో ఓ వార్త గుప్పుమంది. ఈశ్వర్ భార్య పుట్టింటికె ళ్ళిందని తెల్సుకుని ఉమ రాత్రి ఎనిమిది న్నరప్పుడు వాళ్ళింటికెళ్ళిందనీ- ఉమ లోపలికి వెళ్ళగానే మూసుకున్న తలు పులు గంట తర్వాత తెర్చుకున్నా యనీ-వూరి నుంచి తిరిగొచ్చిన ఈశ్వర్ భార్య ఇరుగూ పొరుగూ వల్ల విషయం తెల్సుకుందనీ, ప్రస్తుతం వాళ్ళిద్దరూ గొడవప డటమే కాకుండా ఉమని ఫోన్లు చేసి నానా తిట్లూ తిడ్తోందనీ-ఆఫీసుకొచ్చి ఏ క్షణమైనా అల్లరి చేయవచ్చని ఆ వార్త సారాంశం.

రమాపతికి కోపం నషాళానికంటింది. ఎంత ఇద్దరైతేమాత్రం మరీ అంత బరితెగించి ప్రవర్తిస్తుందా?



ఉమని పిలిపించాడు. తన ఎదురుగా తలవొంచుకుని పాలరాతి శిల్పంలా కూచు... ఉన్న ఉమ, గట్టు తెగిన సౌందర్య సముద్రంలా అన్పించింది.

''నాల్రోజుల క్రితం ఈశ్వర్ వాళ్ళింటికెళ్ళావా?'' సూటిగా ప్రశ్నించాడు.

''వెళ్ళాను''

''అతను ఒంటరిగా ఉన్నాడని తెలిసే వెళ్ళావా?''

''నాకా విషయం తెలియదు. రెండొందలు అవసరమొచ్చి ఈశ్వర్‌ని అడిగాను. సాయంత్రం ఇంటికొస్తే ఇస్తానన్నాడు. అతని భార్యా పిల్లలు ఇంట్లోనే ఉన్నారనుకు న్నాను''

''మరి రాత్రి తొమ్మిదింటికి ఎందుకెళ్ళావు?''

''మా ఆర్థిక పరిస్థితి బాగా లేదు సార్. నాకొచ్చే నెల జీతం రెండువేలు తిండి ఖర్చులకే సరిపోవటం లేదు. నా తమ్ముడూ, చెల్లీ చదువుకుంటున్నారు. వారి పుస్తకా లకూ, ఫీజులకూ అక్కరకొస్తాయని మన ఆఫీసు వదల గానే రెండిళ్ళలో ట్యూషన్లు చెప్తున్నాను. అవి ముగిం చుకుని వెళ్ళేటప్పటికి అంత సమయమైంది''

''మరి నువ్వు లోపలికి వెళ్ళగానే తలుపులు మూసుకున్నాయనీ..''

ఉమకు దుఃఖం ఆగలేదు. కన్నీళ్ళు చెక్కి ళ్ళను తడిపేశాయి.

''సార్! మీరు వయసురీత్యానే కాకుండా యజమానిగా నా తండ్రిలాంటి వారు. మీరు జాయినయినప్పుడే మీ దగ్గర దాచ కుండా అన్ని విషయాలూ చెప్పాలనుకు న్నాను. కానీ ధైర్యం చాలలేదు. కొన్నాళ్ళు పోతే మీకు నిజాలు తెలుస్తాయని ఆశప డ్డాను. కానీ నా మీద బురదచల్లే ప్రయ త్నంలో నా ప్రత్యర్థులు ప్రతిసారీ విజయం సాధిస్తున్నారు''

''ఎవరా ప్రత్యర్థులు?''

''సార్! ఒకరని ఏం చెప్పను? తను మగా ణ్ణని నమ్మే ప్రతివ్యక్తీ నాకు ప్రత్యర్థే. ఆహారం కోసం అడవిలో తిరుగాడే తోడేలు, కుందేలు పిల్లని చూసి-చొంగకార్చుకుంటూ వెంటబడి తరిమి నట్లు..నాకోసం ఎంతమంది మగాళ్ళు! నేను ఆడదాన్ని కావటమే నా తప్పు..అందునా అందంగా ఉండటం మరో తప్పు. పేదరికం పరమ ఘోరమైన తప్పు

## టాబూ మాతృప్రేమ

**సినీనటి టాబూకి తల్లంటే ఎంతో ఇష్టం. 'మేమి ద్దరం మంచి స్నేహితులం' అని చెప్పే టాబూ ఈమధ్య ఓ జ్యూయలరీ షోరూంకెళ్ళి ఓ జత డైమండ్ గాజులు కొనుక్కొచ్చి తల్లికి ప్రెజెంట్ చేసింది. డైమండ్ గాజులంటే ఎంతో ఇష్టపడే ఆమె తల్లి కూతురి ప్రేమకి తెగ మురిసిపోయిందట. టాబూకి తల్లంటే ఎంత ప్రేమో డైమండ్ గాజులు తెలియజేశా యన్నమాట.**

సార్! శవన్నీ నా ప్రమేయం లేకుండా జ ిన తప్పులు. కానీ శిక్ష మాత్రం నాకే.

నేను డిగ్రీ సెకండియర్ చదువుతున్నప్పు మా నాన్న తన తాగుడు అలవాటుకు మూల్యం చెల్లిస్తూ లివర్ జబ్బుతో చనిపో డు. ఓ ప్రైవేట్ కంపెనీలో చిన్న ఉద్యోగం వెలగబెట్టిన నాన్న మాకంటూ స్వ త ఇల్లుకానీ, కొన్నాళ్ళవరకైనా కడుపు నింపుకోడానికి కావాల్సిన డబ్బుగాని కానీ మిగల్చ ండా మృగాల్లాంటి మానవులు తిరుగాడే ఈ కీకారణ్యంలో మమ్మల్ని వదిలేసి వెళ్ళిపో ాడు. అప్పుడు మమ్మల్ని ఆదుకుంది ఈశ్వరే.

మా వీధికి రెండు వీధులవతల ఉండే ఈ శ్వర్ మా నాన్నకోసం తరచూ ఇంటికొ చ్చేవాడు. ఆయన పోయాక మాకు అండగా లబడ్డాడు. నాకీ ఉద్యోగం రావడానికి సాయపడ్డాడు. నా తమ్ముడికీ, ైలికీ తనే ఫీజులు కట్టాడు. ఇదంతా మా నాన్నతో అ కున్న స్నేహ సంబంధం వల్లనో, మానవత్వ తోనో అనుకున్నాం. కానీ నాకోసం వేస్తున్న ర ఎర తెలుసుకోలేకపోయాను.

ఓ రోజు తన మనసులో మాట చెప్పిన డు నేను షాక్ అయ్యాను. మా నాన్న లేని లోటు తీర్చి, మమ్మల్ని ఆదుకోవడానికొచ్చిన దేవుడనుక ్నను. కానీ, అతను మాడేస్తున్న విషయం మర్చి యాను సార్! ఇన్నాళ్ళూ చేసిన సహాయానికి బదులు తీ ్చుకోమన్నాడు. నా శరీరాన్ని అతనికప్పగిస్తే ఇకముందు ఎం సహాయమైనా చేస్తానన్నాడు. అతనంటే నాకు కృతజ్ఞత ఉం . అంతే. నేను తిర స్కరించానన్న కసితో ఆఫీసులో అందరితో ు తన ఉంపుడుగత్తె నని చెప్పాడు. ఒక పథకం ప్రకారం నా గురి ప్రచారం చేశాడు.

నాలుగురోజుల క్రితం డబ్బు చాలా అవసర ొచ్చింది. అమ్మకు ఆరోగ్యం బాగోలేదు. గుండెలో నొప్పం ా బాధపడ్తోంది. నాన్న బాధ్యతల్ని మోస్తున్న నేను, జరక్కూడనిది ైనా జరిగితే అమ్మ బాధ్యతల్ని కూడా మోయాల్సి వస్తుందని యపడి తెల్సిన ప్రతివా ళ్ళనీ రెండొందలు అప్పుగా ఇమ్మని ప్రాధేయ డ్డాను. ఎవ్వరూ కనికరిం చలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో అమ్మ ైద్యం ఇప్పిస్తే కోలుకుం టుందన్న ఆశతో- మనసుని చంపుకుని ఈ ్వర్ నడిగాను. ఇంటికొస్తే ఇస్తానన్నాడు. భార్యాపిల్లలూ ఉన్నారన్న ధైర ంతో వెళ్ళాను. తలుపు మూసేసి నన్ను ఒప్పించడానికి ప్రయత్నించాడు. వరికి బలవంతం చేయ బోతే తప్పించుకుని బయటపడ్డాను.''

రమాపతి కొన్ని క్షణాలు ఉమ వైపు స ోచనగా చూశాడు. ''మరి కంప్యూటర్ ఆపరేటర్ అశోక్‌తో కూడా నీకు లింకుం దట..''

''ఈశ్వర్ తన ప్రచారంలో భాగంగా నా డబ్బు అవస రాలు ఎక్కువనీ- డబ్బుకోసం ఎలాంటి ప నా ఒప్పుకుంటా నని అందర్నీ నమ్మించాడు. ఓ రోజు అశో ్ పార్ట్ టైం ఉద్యోగం ఇప్పిస్తానని పిల్చుకెళ్ళాడు. ఆఫీస్ దిలాక ఓ గంట పనిచేస్తే చాలనీ- నెలకు రెండు వేలు స్తాయని చెప్పాడు. ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపో ఉన్న నాకు అది మంచి అవకాశంలా అన్పించింద ఏదో ఆఫీసుకి పిల్చుకెళ్ళి ఒకతనితో పరిచ ం చేశాడు. బయటికొచ్చాక నాతో బార్టర్ సిస్టంలో బేరం చేశాడు. ఆ ఆఫీసర్ అత నికి బాగా సన్నిహితుడట. పార్ట్ టైం ఉద్యోగం తప్పకుండా నాకే వస్తుం దట. కానీ దానికి బదులుగా నేనత నితో గడపాలట. నేనసహ్యంతో థూ అని ఫూశాను. ''నువ్వేమన్నా పతివ్రతవా? పది మందితో పడుకునేదానివి నీకు నీతేమిటి? నీక్కావాల్సింది డబ్బేగా? నీ రేటెంతో చెప్పు..ఇస్తాను'' అంటూ నోటికొచ్చినట్లు వాగాడు. ఏమైతే అదయిందని ఎడంకాలి చెప్పు తీశాను. ''నీ అంతు చూస్తాననీ'' బెదిరించి వెళ్ళిపోయాడు.

ఎక్కౌంటెంట్ మూర్తితోనూ ఇలాంటి అనుభవమే ఎదురైంది. నాకు ఎన్ని అనుభ వాలెదురైనా వాటి రంగూ, రుచీ, వాసనా ఎప్పుడూ ఒక్కటే. వాళ్ళకు నా శరీరం కావాలి. నాతో ఆ అనుభవం కావాలి. అందులో మార్పుండదు. అలా ఆశించే మగ వాడు మారతాడు. ప్రదేశం మారుతుంది. వాడు వాడే మాటలు మారతాయి. రకర కాల ముసుగులు..ఒకడు ప్రేమంటాడు...ఒకడు తనతో పడుకుంటే పెళ్ళి చేసుకుంటానంటాడు.....మరొకడు బాకీ తీర్చటం అంటాడు- ఇంకొకడు డబ్బిస్తానంటాడు.

వీళ్ళందరికీ నేను లొంగలేదని కసి. తినడానికి తిండికూడాలేని ఆఫ్టరాల్ ఓ ఆడది వాళ్ళు చూపిన ప్రలోభాలకు పాదాక్రాంతం కాలేదన్న కోపం. అహంకారం. ఆడదాన్ని హింసించడానికి మగవాడు వాడే బలాత్కారంలాంటి రాక్షసకృత్యానికీ..నేను అనుభవి స్తున్న హింసకూ పెద్ద తేడా లేదు. నేను వాళ్ళందరితో తిరిగానని ప్రతిమం



## కూల్ లేడీ

**ఈమధ్యకాలంలో కంపెనీలు సినీతారలతో వ్యాపార ప్రకట నలు చేయిస్తూ తమ బిజినెస్‌ని పెంచుకుంటున్నాయి. తాజాగా గోద్రెజ్ కంపెనీ పెంటాకూల్ రిఫ్రిజిరేటర్ల యాడ్‌ని ప్రీతిజింతాతో చేయించింది. ఈ యాడ్‌కి మంచి స్పందనే వచ్చింది. ఈ సొట్ట బుగ్గల సుందరి ఇక ముందు ముందు మరిన్ని యాడ్‌లలో కనిపించే అవ కాశం ఉంది.**

దికీ చెప్పుకుని తమ అక్కసు తీర్చుకుంటు న్నారు. చెడిపోయిన ఆడది, తిరుగుబోతు, లూజ్ క్యారెక్టర్‌లాంటి బిరుదుల్ని బరువైన ఇనుప గుండ్లుగా మెడలో వేసుకుని మోస్తున్న దాన్ని కాబట్టే నన్నే మగపురుషుడూ పెళ్ళాడటానికి ముందుకు రాడు. నాకా విషయంలో బాధ లేదు. పోనీ వీళ్ళం దరి నుంచీ దూరంగా పారిపోదామంటే మగవాళ్ళు లేని చోటెక్కడుంటుందో తెలీటం లేదు సార్! నాకు ఉద్యోగం చాలా అవసరం! అందుకే వీళ్ళ రాక్షసత్వాన్ని సహిస్తున్నాను.''

రమాపతి నిశ్వాస వదిలి ''ఏది నిజమో- ఎవర్ని నమ్మాలో ఎవర్ని నమ్మ కూడదో తెలీటం లేదు'' అన్నాడు.

★ ★ ★

దసరా పండగ మరో పది రోజు లుండగా రమాపతి ఉమని తనిం టికి రమ్మని పిల్చాడు.

''ఎందుకు సార్?'' మగవాడు కాటికి కాళ్ళు చాపుకున్న ముసలా

డౌ ఆనుమానించటం ఆమెకు అలవా ంది.
''నా ఫ్యామిలీ పిల్లల చదువుకోసమ హైదరాబాద్‌లోనే ఉన్న విషయం నీకు తెల్సు
కదా. ఇప్పుడు దసరా శెలవులు. ఇక్కడ పుదామని వస్తున్నారు. సాయంత్రం ఆరిం
టికల్లా వచ్చేస్తారు. రేపు ఆదివారం కదా ర్గగుడికి పిల్చుకెళ్దామనుకున్నాను. కానీ
అనుకోకుండా వేరే పని పడింది. నువ్వు దింటికల్లా వచ్చేసి వాళ్ళకు తోడుగా దగ్గ
రుండి అమ్మవారి దర్శనం చేయించు. )ది నా భార్య, ఇద్దరు కూతుళ్ళు కాబట్టి
జెంట్స్‌కి ఈ పని అప్పగించడం ఇష్టం ( నువ్వయితే బావుంటుందని చెప్తున్నాను.''
సరేనంది ఉమ. మరునాడు పదింట వెళ్ళేటప్పటికి ఇంట్లో రమాపతి ఒక్కడే
ఉన్నాడు.

''నీ కోసమే ఎదురుచూస్తున్నా. అ సోఫాలో కూచో'' అన్నాడు అదోరకంగా
నవ్వుతూ.

''పిల్లలూ, మేడం ఏరి? పూర్ణిం లేదా'' నిలబడే అడిగింది.

''నిన్న అనుకున్న టైంకే వచ్చారు. తర్వాత అమ్మవారి దర్శనం కన్నా ఉద
యాన్నే అయితే బావుంటుందని పక్కి కివాళ్ళని తోడు తీస్కుని వెళ్ళారు. ఈపా
టికి వస్తూ ఉంటారు. ఓ పది నిముషా కూచో. కాఫీ తెస్తాను'' అంటూ వంట గది
లోకి వెళ్ళాడు.

ఉమకు భయమేసింది. అతని నవ్వు నకు బాగా అనుభవమైన తోడేలు నవ్వులా
ఉంది. నిజంగానే అతని ఫ్యామిలీ వచ్చిం ? నిజంగానే దుర్గ గుడికెళ్ళారా? నిజంగానే
పది నిముషాల్లో తిరిగి వస్తారా? ఆమెక అనుమానాలే. రమాపతి కాఫీ కప్పుని ఉమ
చేతికిచ్చి ఆమె ఎదురుగా కూచున్నాడు.

ఎవరో తరుముతున్నట్లు రెండు గు ల్లో కాఫీ తాగేసి ''ఇక వెళ్తాను సార్'' అంది.

## స్నేహ భయం

**'ప్రియమైన నీకు', 'హనుమాన్ ంక్షన్' హీరోయిన్ స్నేహ గుర్తుందా? మాధవన్‌తో ఆమె ఆమధ్య 'పరవశం 'నిన్నుచూశాక' చిత్రాల్లో కూడా నటించింది. ఈ రెండు సినిమాలు ఫట్టయ్యా యి. దీంతో స్నేహకి భయం పట్టుకుంది. కొత్త సినిమాలు గురించి అడిగితే 'స్నే రిస్క్ తీసుకోదలుచుకులేదు' అని చెబుతోంది.**

**-ప్రియ**

''వెళ్దువుగానీలే- ఈ రోజు ఆదివారమే కదా. నీకో ముఖ్యమైన విషయం చెప్పాలి. వచ్చే నెల నుంచీ నీ జీతం ఐదొందలు పెంచుతున్నాను'' అన్నాడు. ఆ గదినిండా పర్చుకున్న మదపువాసన...

ఆమెలో సన్నటి వణుకు. తను చిన్నప్పుడు చదువుకున్న తోడేలు-బుజ్జిమేక కథ. తన జీవితంలోని క్షణక్షణంలో వందల వేల సార్లు తను దర్శించిన సంఘటన. వలయంలా పునరావృతమౌతూ.

''నువ్వెంత అందంగా ఉంటావో తెలుసా ఉమా? దేవకన్యలా ఉంటావు. నీ గురించి మొదట్లో విన్నప్పుడు నీతో ఒ
(ట)రెండు సార్లు గడిపితే చాలమకునేవాడిని. నీ
నువ్వు నీ గురించి చెప్పాక నిన్ను పర్మనెం నాదా
న్నిగా చేసుకోవాలన్న బలమైన కోరిక. ని( ట్టటం లేదంటే



నమ్ము'' మాటల్లోనే ఆమెకు సమీపంగా వచ్చి నిలబడ్డాడు. ఉమ లేవబోయింది.
భుజాల మీద చేతులు వేసి ''కూచో.. నీతో మాట్లాడాల్సింది చాలా ఉంది'' క

''నేనీ వూర్లో ఉన్నంతకాలం నిన్ను కంటికి రెప్పలా చూసుకుంటాను. ఏకే
కష్టమూ కలగనివ్వను. నీ కుటుంబాన్ని కూడా ఆదుకుంటాను. ఇన్ని మాటలు
దేనికి? నిన్ను మహారాణిలా చూసుకుంటాను. సరేనా?'' మరింత దగ్గరగా వస్తూ
అన్నాడు.

ఉమ అతన్ని విదిలించుకుంటూ విసురుగా లేచింది. ''నాకే కష్టమూ లేకుండ
చూసుకుంటావా? నా కష్టం డబ్బు లేమివల్ల కాదురా.. నీలాంటి నీచుల వల్ల. నాక
ఉద్యోగం చాలా అవసరమని నీకు చెప్పింది నిజమే. అలాగని నీలాంటి పురుక్కి
నికృష్టమైన బతుకు బతకలేను. మహిషాసురుణ్ణి చంపినందుకు మీరందరూ దసర
పండుగ చేసుకుంటారు. నేను చేసుకోను. ఎందుకో తెలుసా? నీలాంటి మగరాక్షసు
చంపాకే నాలాంటి ఆడపిల్లలకు అసలైన పండుగ.''

ఉమ ఇంటికి తిరిగొచ్చిందే కానీ తనతోపాటు అనంతమైన భయాల్ని మోసుకొ
చ్చింది.

రమాపతి ఊరుకోడు. తనని ఉద్యోగంలోంచి తీసేస్తాడు. మరలా తన బ్రతుకు
బజార్న పడుతుంది. కష్టమో నష్టమో ఈ పరిస్థితిని ఎదుర్కోడానికే ఆమె నిర్ణయిం
చుకుంది.

మరునాడు బితుకుబితుకుమంటూనే ఆఫీసుకెళ్ళింది. రమాపతి ఏమీ జరగనట్లే ప్రవర్తించాడు. కానీ అవకాశం దొరికినప్పుడల్లా ''నా వినతిపత్రం నీ దగ్గర పెండింగ్ ఉంది. నీ పర్మిషన్ కోసం ఎదురు చూస్తున్నాను'' అంటున్నాడు. రూంలో ఎవ్వరూ లేనప్పుడు అడ్వాంటేజ్ తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ద్వంద్వార్థాల మాటలు మాట్లాడుతున్నాడు. ఉమ వాటన్నింటినీ పళ్ళ బిగువున సహిస్తోంది.

ఆ రోజు ఎప్పటికిమల్లే ఉమని తన ఎదురుగా కూచోబెట్టుకుని ఆమెని మాటల్తో, చేతల్తో హింసిస్తూ రాక్షసానందం అనుభవిస్తున్న తరుణంలో గుంటూరు బ్రాంచి మేనేజర్ వచ్చాడు.

''నిన్ను మరలా పిలుస్తాను'' అనగానే ఉమ బ్రతుకుజీవుడా అనుకుంటూ బైటికి నడిచింది.

''ఎవరీ స్వప్న సుందరి'' అని అడగటం ''ఉమ'' అంటూ రమాపతి సమాధానం విన్పించడంతో తలుపు బయట ఆగిపోయింది.

''అబ్బ! ఎంతందంగా ఉందో! నువ్వసలే గోపాలకృష్ణుడివి. ఈపా
. టికి లైన్లో పెట్టేసే ఉంటావు. అందుకేనా ఫ్యామిలీని తీస్కు
రాలేదు? అయినా ఈ బంగారు తీగ ఉండగా ఫ్యామిలీ అవసరమేముంది?''

ఆ మాటలకు రమాపతి బిగ్గరగా నవ్వాడు. ''మొదట్లో బెట్టు చేసింది కానీ తర్వాత లొంగిపోయింది'' అతని గొంతులో క్రూర జంతువులా గ
గర శబ్దం.

ఉమకు దుఃఖంతో కన్నీళ్ళు ఉబికాయి.

'వీడు మాటొకటో తోడేలు' అనుకుం
కర్చీఫుతో కళ్ళు ఒత్తుకుంటూ.

అరచేతులు వెనక్కి తిప్పమని మం  పై దస్ట
ర్‌తో కొట్టింది.
బయటకుపోయి ఎండలో నుంచో  అజ్ఞా
పించింది.
ఆ తర్వాత శాంతించి పుల్లారావుకి  స్ట్
ఎయిడ్ చేసి ఇద్దరు పిల్లలను తోడిచ్చి  టికి
పంపేసింది టీచర్.
మర్నాడు పుల్లారావుగాడు రాలేదు  ల్లికి
భయంగానే ఉంది. ఆ తర్వాతరోజు ఆ  వారం.
లల్లి భయం భయంగా గడిపింది శెలవ
రోజంతా. సోమవారం రానే వచ్చింది.  ల్లారా
వుగాడు ఉల్లాసంగా ఎగురుకుంటూ  దం
చూసి లల్లి మనసు కుదుటపడింది. వా  పరిగె
త్తుకుంటూ లల్లి దగ్గరకు వచ్చి చెప్పాడ  "మా
నాన్నకు చెప్పాను నీ గురించి. మా నా  దగ్గర పెద్ద
కత్తి వుంది. దాంతో నీ పని సఫా!"
లల్లికి పుల్లారావుగాడి నాన్న తెలు
బస్టాండ్ దగ్గరున్న కొట్లో ఉంటాడ  పెద్ద
మీసాలు, ఎర్రని కళ్ళతో. పుల్లారావు న  న్నను గుర్తుచే
సుకొని భయంతో వణికిపోయింది.

★ ★ ★

ఆరోజు సాయంత్రం లల్లి వరండా  అడుకొం
టోంటే పుల్లారావు నాన్న ఇంటిగేటు  కొని లోప
లికి వస్తూ కనపడ్డాడు. లల్లి అతడి చే  ఏవో
ఆయుధాల్లాంటి వస్తువులు చూసి లో  కి పరిగెత్తి
పారిపోయింది. ఈ సమయంలో తన  ఇంక రక్షించే
వాళ్ళెవరూ లేరు అనిపించింది లల్లికి.
ఆంజనేయుడికి దణ్ణం పెట్టుకొం  మంచం
కిందకు దూరబోయి, అదంత సురక్షి  న స్థలం



యశ్వంత్ బాబు
తల్లిదండ్రులు: అన్నపూర్ణ, శ్రీనివాస రావు
(మంగళగిరి)

కాదనిపించి స్టోర్ రూమ్‌లోకి వెళ్ళి దాక్కుంది.

ఇంతలో స్టోర్‌రూమ్ వైపుగా ఎవరో వస్తున్నట్టు మాటలు వినిపించాయి. ముందు వినిపించిన మాటలు నాన్నవి. కొంచెం ధైర్యం వచ్చింది లల్లికి.

బయటకు వచ్చి నాన్న దగ్గరకు వెళ్ళిపోదామా అనుకొంది. ఈలోగా స్టోర్‌రూమ్ తలుపు తెరుచుకోవడం, పుల్లారావు నాన్న లోపలికి అడుగుపెట్టడం జరిగాయి.

లల్లి భయంతో గట్టిగా కేక పెట్టేసరికి అతడు జడుసుకొని బయటకు అడుగేశాడు. వెనకాలే లల్లి తండ్రి లోపలికి వచ్చి లైటేసి లల్లిని చూసి "ఇక్కడేం చేస్తున్నావే, దుమ్మూ ధూళి మధ్య. ఏ పురుగో, పుట్రో కుట్టిందంటే లేనిపోని తంటా" అంటూ చిరాకు పడి "బయటకు రా!" అన్నాడు.

"నేను కావాలని గుచ్చలేదు నాన్నా.. ముందు వాడే గుచ్చాడు. ఇప్పుడు వీడు నన్ను కత్తితో పొడుస్తాడు" అంటూ ఏడవడం మొదలెట్టింది లల్లి వెక్కుతూ.

లల్లి తండ్రికేం అర్థం కాలేదు. ఆ చిరాకుతో "విజ్జీ యిలారా!" యిదెక్కడేం చేస్తోందో నీకసలు పట్టనే పట్టదు. ఇది ఈ స్టోర్‌రూమ్‌లో కూచొని ఏడుస్తోంది. అసలేం జరిగింది?" అంటూ కేకలేసాడు.

లల్లి తల్లి పరుగున వచ్చింది. ఆమెకేం అర్థం కాలేదు. అయోమయంగా చూస్తోంది. ఇంతలో పుల్లారావు నాన్న "అమ్మాయిగారూ ఏడవకండి. యిందా చాక్లెట్ తినండి" అంటూ చాక్లెట్ యిచ్చాడు.

ఈసారి ఆశ్చర్యపోవడం లల్లి వంతయ్యింది.

"సరే! దీన్నిక్కడ్నుంచి తీసుకెళ్ళు. మొన్న డైనింగ్ టేబిల్ డిజైన్ తెచ్చాను కదా, అది తీసుకురా. ఇతను కార్పెంటర్ అప్పారావు. ఇతనే డైనింగ్ టేబిల్ తయారు చేస్తాడు" అని చెప్పాడు.

పుల్లారావు నాన్న స్టోర్ రూమ్‌లోకి చెక్కలు కొలవడానికి వెళ్ళాడు- టేప్ తీసుకొని.

లల్లికి ఏం జరుగుతోందో కొంచెంగా అర్థమౌతోంటే వెక్కుతూ తల్లి చంకెక్కి బల్లిలా కరుచుకుపోయి తల్లితోపాటు అక్కడ్నుంచి వెళ్ళిపోయింది.

☆

# చిత్రమైన కల

మూడవ తరగతి చదువుతున్న శ్వేత గత మూడు నెలలుగా పెరట్లో ఒక జామమొక్కను పెంచుతున్నది. ఆ మొక్క చెట్టయి కాయలు కాసినట్లు రోజూ కలలు కంటున్నది. మరునాటి నుండి సంక్రాంతి సెలవులు కావటంతో శ్వేతా వాళ్లమ్మ "రేపు మనం తాతగారి ఊరు వెళ్తున్నాం" అని శ్వేతతో చెప్పింది.

తాతగారి ఊరనగానే ఎగిరి గంతులేసే శ్వేత ఈసారి అంతగా ఉత్సాహం చూపలేదు. పైగా "మరి మన జామ మొక్క?" అంది.

"అది ఇక్కడే ఉంటుంది. మళ్లీ మనం తిరిగి వచ్చే దాకా మన పనిమనిషి పుల్లమ్మ నీళ్లు పోస్తుంది" అని బదులిచ్చింది శ్వేతా వాళ్లమ్మ.

ఈ మాట శ్వేతకి పెద్దగా సంతృప్తిని కలిగించలేదు. ఆ రోజల్లా శ్వేత జామ మొక్క గురించి ఆలోచిస్తూనే ఉన్నది. ఆ రోజు రాత్రి నిద్రపోయే ముందు శ్వేత వాళ్లమ్మని "అమ్మా! మొక్కలకి కాళ్లెందుకు లేవు? కాళ్లుంటే అవి కూడా మనలా ఊరెళ్లవచ్చుగా!" అని అడిగింది.

శ్వేతా వాళ్లమ్మకి ఈ ప్రశ్నకి సరైన సమాధానం తోచలేదు. "నువ్వే ఆలోచించు. నాకు అవతల పని ఉంది!" అంటూ ప్రయాణానికి బట్టలు సర్దటం కోసం వెళ్లిపోయింది. తన ప్రశ్నకి సమాధానం ఆలోచిస్తూ నిద్రపోయిన శ్వేతకి ఆ రాత్రి ఒక చిత్రమైన కల వచ్చింది.

## చిట్టిపొట్టి కథ

అది ఒక అందమైన తోట. చుట్టూ ఎన్నో పూలమొక్కలు, పళ్ల చెట్లూ, వాటి చుట్టూ చెంగున గంతులేసే లేళ్లు, కుందేళ్లు. ఆ చెట్ల మీద తియ్యగా పాడే రంగురంగుల పిట్టలు.

ఇంతలో ఏదో సంచలనం. మొక్కలు, చెట్లలో చిత్రమైన చలనం. చుట్టూ ఆశ్చర్యంగా పరికిస్తున్న శ్వేతని ఎదురుగా చెట్టుకు వ్రేలాడుతున్న మామిడి పండు ఆకర్షించింది. అందే ఎత్తులో ఉన్న ఆ పండు కొయ్యటానికి చెయ్యి ముందుకు చాచింది శ్వేత. ఆ చెట్టు కొంచెం వెనుకకి జరిగింది. శ్వేత ఇంకొంచెం ముందుకి వెళ్లింది. చెట్టు ఇంకా వెనక్కి వెళ్లింది. పట్టుదలగా శ్వేత పదే పదే ప్రయత్నిస్తోంది. శ్వేత ముందుకు వెళ్లిన కొద్దీ, చెట్టు దూరంగా జరుగుతోంది. చివరకు శ్వేత అలసిపోయి, నేలమీద చతికిలపడింది.

ఇంతలో తన చుట్టూ ఉన్న కుందేళ్లు, లేళ్లు, చిన్న చిన్న పూలమొక్కలు అన్నీ పరుగిడుతున్నాయి.

"ఏం జరిగింది? ఎందుకిలా పరుగెత్తుతున్నారు?" అని ఓ చిట్టి కుందేలుని ప్రశ్నించింది శ్వేత.

"మర్రి చెట్టు వస్తోంది పరుగెత్తు" అంటూ పరుగు అందుకుంది కుందేలు.

శ్వేతకి ఏం చెయ్యాలో తోచలేదు. బిత్తరపోయి చూస్తూ నిలబడ్డది. మర్రిచెట్టు రానే వచ్చింది. ఎదురుగా ప్రాణభయంతో పరుగెత్తుతున్న చేమంతుల మీద విర్రవీగుతూ నిలబడ్డది. దాని క్రింద చేమంతులు నలిగిపోయాయి.

మరోవైపు నుంచి ఇటే వస్తున్న వేపచెట్టుని చూసి ఉలిక్కిపడ్డ శ్వేత కళ్లు తెరిచి చూసింది. తన ప్రక్క మంచం, టేబుల్, కిటికీ, కిటికీలోనుంచి కనిపించే ఉసిరిచెట్టు ఇవన్నీ చూసి 'హమ్మయ్య! ఇదంతా కలే!' అని ఊపిరిపీల్చుకుంది.

మర్నాడు ఉదయం నిద్రలేచిన శ్వేత "చెట్లకి కాళ్లు లేకపోవటమే బాగుంది" అంది వాళ్లమ్మతో.

-చివుకుల రత్నప్రభ